## పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ

**పత్రికా ప్రకటన** **తేది.08-11-2021.**

### ఏ.పి. పోలీసు వారిచే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుచున్న "పరివర్తన" (గంజాయి విక్రయదార్లు, వినియోగదారుల పై చర్యలు మరియు అవగాహన) కార్యక్రమం లో బాగంగా 2వ రోజు విజయవాడ నగరంలో దాడుల వివరాలు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ గౌతంసవాంగ్ ఐ.పి.యస్. గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "పరివర్తన"** (గంజాయి విక్రయదార్లు, వినియోగదారుల పై చర్యలు మరియు అవగాహన) కార్యక్రమంలో బాగంగా 2వ రోజు ది.08.11.2021 నాడు **విజయవాడ నగర పోలీస్ కమీషనర్** గారి ఆధ్వర్యంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ నిర్వహించి విజయవాడ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ వారు మరియు ఎస్.ఇ.బి. పోలీస్ వారి ఆధ్వర్యంలో గంజాయి, గుట్కా మరియు ఇతర మత్తు పదార్థాల విక్రయదారులు, వినియోగదారులపై నగరంలోని వివిధ ప్రదేశాలలోవిస్తృత దాడులు నిర్వహించి 150 మందిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది. వీరిలో పరివర్తన కల్గించే ఉద్దేశ్యంతో సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండు నందు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారైన శ్రీ బి. శ్రీనివాసులు ఐ.పి.యస్ మాట్లాడుతూ... గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించకూడదని, నేరప్రవృత్తిని మార్చుకుని మంచిమార్గంలో నడుచుకోవాలని, మీ ఆరోగ్యంను కాపాడుకోవాలని, సంఘంలో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి భంగం కలిగించకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గోనే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నేర ప్రవృత్తిని మార్చుకోని వారిని ఉపేక్షించకుండా, నగర బహిష్కరణ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

**ఈ రోజు నిర్వహించిన దాడులలో నమోదు చేసిన కేసుల వివరాలు:**

☆ **గంజాయి విక్రయించే వారు** 15 మందిని అదుపులోనికి తీసుకుని వారిపై కృష్ణలంక, అజిత్‌సింగ్‌నగర్, మాచవరం మరియు పెనమలూరు పోలీసు స్టేషన్లలో 5 కేసులు నమోదు చేసి వారి వద్ద నుండి 21.1 కేజీల గంజాయి మరియు రెండు బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

గతంలో గంజాయి విక్రయించి పలు కేసులలో అరెస్టు అయిన వారిని 22 మందిని అదుపులోనికి తీసుకుని వారిపై 21 బైండోవర్ కేసులు నమోదు చేయడమైనది.

☆ **గంజాయి సేవించువారు** 70 మందిని అదుపులోనికి తీసుకుని వారికి గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించకూడదని, నేరప్రవృత్తిని మార్చుకుని మంచిమార్గంలో నడుచుకోవాలని కౌన్సిలింగ్ చేసి వారి పెట్టీ కేసులు నమోదు చేయడమైనది.

☆ **గుట్కా విక్రయించేవారు:** 6 మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.20,593 విలువ గలిగిన గుట్కా ప్యాకెట్లను స్వాదీనపరుచుకుని వారిపై 6 కేసులు నమోదుచేయడమైనది.

--xx--